


# ఘనంగా డిప్యూటీ CM భట్టి పుట్టినరోజు వేడుకలు

**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు జన్మదినోత్సవ మును పురస్కరించు కొని నూతి సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, శాసనసభ మాజి సభ్యులు కొండబా ల కోటేశ్వ రరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచి రక్తదాన శిబిరం నిర్వ హించనైనది. అనంతరం 300 మంది వికలాంగులకు నిత్యా వసర సరుకులు పంపిణీ చేసినారు. అనంతరం జిల్లా కాంగ్రె స్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రగతిశీల ప్రజా స్వామ్య భావజాలం పుణికిపుచ్చుకున్న మహానేతకు జన్మదినోత్సవ శు భాకశలతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారా యణ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గురించి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్ మాట్లాడుతూ 1961 జూన్ 15 న అఖిలాండ, మాణిక్యమ్మ పుణ్యదంపతులకు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో జన్మించారని, ఆయన హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉన్నత విద్యను అభ్యసించి ఆయన అన్న మల్లు అనంతరాములు నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గ మాజీ పార్లమెంట్ సభ్యులు మరణానంతరం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరి అంచలంచెలుగా జాతీయ స్థాయి నేతగా ఎదిగినారని,ఆంధ్రాబ్యాంక్ డైరెక్టర్ గా, పి సి సి కార్యనిర్వహక సభ్యులుగా పి సి సి కార్యదర్శిగా పనిచేసినారని, 2007 లో ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిదుల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసన మండలి సభ్యులు ఎన్నికై అనంతరం 2009 లో ఉమ్మడి ఆంధ్రప్రదే శ్ లో మధిర నియోజకవర్గంలో కంచుకోటను బద్దలుకొట్టి శాసన సభ సభ్యులు గా విజయం సాధించి తన నిరంతర ప్రజాసేవ తో మధిర నియోజక వర్గాన్ని కాంగ్రెస్ ఖాతాలోకి మార్చడమే కాకుండా వరుసగా నాలుగు సార్లు శాసనసభ సభ్యులుగా తిరుగులేనివిజయం సాధించి రికార్డు సృష్టించిన మహానాయకుడని అన్నారు. ఆయన డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో చీఫ్ విప్ గా, డిప్యూటీ స్పీకర్ గా పని చేశారని,అనంతరం తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ పార్టీ నుండి ప్రతిపక్షనేత పనిచేశారని అనంతరం 2023 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావ డానికి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టి ముండుటెండ్లను సైతం లెక్కచేయకుండా ఒక పక్క ఆరోగ్యం సహకరించకపోయినా తెలం గాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1400 కిలోమీటర్లుపాదయాత్ర సాగించి చరిత్ర సృష్టించి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. డిసెంబర్ నుండి తెలంగాణ రాష్ట్ర నాల్గవ ఉప ముఖ్యమంత్రి గా, ఆర్థిక,ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించి గత ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టి రాష్ట్ర ఆర్థిక వనరులు సమకూర్చు తూ ,అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలగా చూస్తూ బడుగు,బలహీన, మరియు అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కొరకు సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న కృషీవలురని అన్నారు.అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆయనను ఆదరించి తిరుగులేని విజయాన్ని అందించిన మధిర నియోజకవర్గ మరియు ఖమ్మం జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెస్తున్నారని, ఆయన సౌమ్యత,నిరాడంబరత మరియు సంయమనం పాటిస్తూ రాజకీయాల్లో ఎంతటి ఆరోపణలు ఎదురైనా తన ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ నిబద్ధతతో సమాధానం ఇవ్వడం ఆయన శైలి అని పదవి ఉన్నా లేక పోయిన నిరంతరం ప్రజల కోసం ఆలోచించే ఆయన వ్యక్తిత్వం ,ప్రస్తుత తరం యువ రాజకీయ నాయకులకు ఒక గొప్ప నిదర్శనం మరియు స్ఫూరి దాయకం అని ఆయనకు మరొక్క సారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపు తూ ఆయన మరెన్నో జన్మదినోత్సవాలు జరుపు కోవాలని ఆయనకు ఆ దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని సదా ఆదేవుని దీవెనలు ఉండాలని కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు బి యచ్ రబ్బానీ, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, వేజండ్ల సాయి కుమార్, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,పుచ్చకాయల వీరభద్రం, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు కిలారు అనిల్ కుమార్, పట్టాభి, కళ్ళెం వెంకటరెడ్డి, మాజీ కార్పొ రేటర్లు మలీదు వెంకటేశ్వరరావు,యర్రం బాలగంగాధర్ తిలక్, బచ్చలికూర నాగరాజు, జెర్రిపోతుల అంజనీ కుమార్, యడవల్లి నాగరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, వేల్పుల మురలి, మూడుముంతల గంగరాజు యాదవ్, మిక్కిలినేని నరేందర్, బిక్షపతి రాథోడ్,కిలారు వెంకట రమణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, కొట్టే రాజశేఖర్, విప్లవ కుమార్, మద్దినేని రమేష్, క్రాంతి, బధ్రీ,మొహమూద్, సంపటం నరసింహా రావు, ఫరీద్ ఖాద్రి, యాసబోయిన శ్రీశైలం, దేవత్ దివ్య, దేవత్ శంకర్ నాయక్, జహీర్ భాయ్, పంది రాజు గౌడ్, భానోత్ వినోద, చంద్రిక, ప్రతిభారెడ్డి, లక్ష్మీ, సుకన్య, అరుణ, తదితర పాల్గొన్నారు.



